# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 195 శుక్రవారం 23 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5


## పశ్చిమాసియాలో...
# సంక్షోభాలు ఆందోళనకరం

**- యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదు**
**- పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీలో ప్రధాని మోడీ**



వార్సా, తెలంగాణ ముచ్చట్లు : ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం మిత్రదేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది‘ అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో

2లో



## బీఆర్ఎస్ సన్నాసులను
## నమ్ముకొని రైతులు
# ఆగం కావద్దు
**- సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : రూ.2 లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం 100 శాతం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సన్నాసుల మాటలు నమ్ముకొని రైతులు ఆగం కావద్దని సూచించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకి న్యాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొందరికి మాత్రమే రుణాలు మాఫీ జరగలేదని, త్వరలోనే పూర్తిగా రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు.ఏఒక్కరికి రుణం మాఫీ కాకపోయినా.. ఇక్కడ తాము ఉన్నామన్న విషయాన్ని మర్చిపోవద్దని కోరారు.

**కలెక్టర్ ఆఫీసుల్లో అధికారులు...**

“ఏ రైతుకి రుణమాఫీ రాకపోయినా మేం ఉన్నాం. కలెక్టర్ ఆఫీసుల్లో కుర్చీ వేసి ఆఫీసర్లను కూర్చోబెట్టాం. రైతు విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారు. రైతులకు రోడ్డెక్కాల్సిన బాధ ఏమొచ్చింది? సన్నాసులను నమ్ముకొని ఆగం కావద్దు. రైతుల సమస్యలు విననప్పుడు ధర్నాలు చేయాలి. మీ సమస్యలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తొందరపడొద్దని కర్షక సోదరులను కోరుతున్నాం. రైతుల సమస్యను ప్రభుత్వం వింటుంది. పదేళ్లు దోచుకున్న వాళ్లను, ఆరునెలల కింద బొంద పెట్టిన వారిని మళ్ళీ గ్రామాల్లోకి ఎందుకు రానిస్తున్నారు. రుణమాఫీ హామీ అమలు చేయడంతో హరీశ్ తన పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందని ఇవాళ కొత్త డ్రామా మొదలు పెట్టారు. డ్రామాలో భాగంగానే దేవాలయాల వద్ద నిరసనలు చేస్తున్నారు. బీఆర్ఎస్




నాయకులు సోషల్ మీడియాలో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. వారిపట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. రుణమాఫీ చేయడంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవట్లేదు. దీంతో అబద్ధాలకు తెరతీశారు. కేటీరామారావు రుణమాఫీ విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. వారు రూ.లక్ష రుణం మాఫీ చేయడానికే ఆపసోపాలు పడ్డారు. అప్పటికీ అందరికీ పూర్తి చేయలేదు. కానీ మేం ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణాలను మాఫీ చేశాం” అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## కవితకు మళ్లీ
# అస్వస్థత
**- ఆస్పత్రికి తరలింపు..**



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు తీహార్ జైలు అధికారులు. కాసేపటి క్రితమే ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులు ఆమెకు పరీక్షలు నిర్వహించారు. కవిత గైనిక్ సమస్యలు, వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. జైలు డాక్టర్ల సిఫారసు మేరకు వైద్య పరీక్షల నిమిత్తం కవితను ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. గతంలో కూడా కవిత అస్వస్థతకు గురయ్యారు. ఆ సమయంలోనూ ఆమెను ఎయిమ్స్‌కి తరలించి వైద్య

2లో

## తెలంగాణలో
# గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్
**డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షల నిర్వహణ**

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్ వచ్చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు ఆగస్టు 7, 8 తేదీల్లోనే జరగాల్సి ఉంది. కానీ, డీఎస్సీ, గ్రూప్ - 2 పరీక్షల మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో ఈ పరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్‌కు రీషెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించిన టీజీపీఎస్సీ.. తాజాగా పరీక్షల షెడ్యూల్‌ని విడుదల చేసింది. మొత్తం 783 గ్రూప్- 2 పోస్టులకు

2లో

## జిల్లా వ్యాప్తంగా
# రైతులతో నిరసనలు
**2లక్షల మాఫీ అందరికీ వర్తించాలని డిమాండ్**




నిజామాబాద్, తెలంగాణ ముచ్చట్లు : రుణమాఫీ పేరిట రైతులను అరిగోస పెడుతున్న రేవంత్ సర్కారుపై బీఆర్ఎస్ పార్టీ సమరభేరి మోగించింది. అన్నదాతలకు అండగా, ఆంక్షలు లేని రుణమాఫీ అమలు కోసం నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమైంది. గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు చేపట్టారు. బాల్కొండ నియోజకవర్గంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో, ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నేతృత్వంలో ధర్నాలు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా ఆధ్వర్యంలో, కామారెడ్డిలో మాజీ

2లో

## స్వామీ పాపాత్ముడైన
# ముఖ్యమంత్రిని క్షమించు
**- యాదాద్రిలో పూజలు చేసిన హరీష్ రావు**





యాదగిరిగుట్ట,తెలంగాణ ముచ్చట్లు : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు దర్శించుకున్నారు. రైతులకు రుణమాఫీ విముక్తి కావాలని పూజలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నాయకులతో ఆయన యాదగిరిగుట్టకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట ఇచ్చి తప్పినందుకు పరిహార పూజలు చేశారు. రుణమాఫీ చేయడంతో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.’స్వామీ..ఈపాపాత్ముడైన ముఖ్య మంత్రిని క్షమించు.. తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని’ వేడుకున్నానన్నారు. అనంతరం అక్కడి నుంచి ఆలేరు బయల్దేరారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్లువేసి మాటతప్పిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరులో నిర్వహించనున్న ధర్నాలో ఆయన పాల్గొంటారు. హరీశ్‌రావు వెంట ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు గొంగడి సునీత, బూడిద బిక్షమయ్య తదితరులు ఉన్నారు.

# అత్యాచార కేసుల్లో 50 రోజుల్లో శిక్ష పడాలి
**- కోల్‌కతా ఘటనపై నిరసనలపై అభిషేక్ బెనర్జీ**

కోల్‌కతా, తెలంగాణ ముచ్చట్లు : అత్యాచార కేసుల్లో 50 రోజుల్లోగా విచారణ పూర్తి చేసి, దోషులకు శిక్షపడేలా చట్టాలు రావాలని టీఎంసీ అగ్రనేత అభిషేక్ బెనర్జీ అన్నారు. ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో జరిగిన హత్యాచార ఘటనపై నిరసనలు వ్యక్తమవుతోన్న తరుణంలో.. దేశంలో ఆ తరహాలో ఎన్నో కేసులు వెలుగు చూశాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు ఎక్స్ వేదికగా స్పందించారు. ‘పది రోజులుగా ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో జరిగిన ఘటనపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. న్యాయం కావాలంటూ వైద్యులు, ఇతరులు రోడ్లపై నినదిస్తున్నారు. ఈ దిగ్భ్రాం÷-రతికర నేరానికి వ్యతిరేకంగా ప్రజలు రోడ్లపై ఉన్న సమయంలోనే దేశంలో అలాంటివి మరో 900 కేసులు వెలుగులోకి వచ్చాయి. రోజూ 90 అత్యాచార కేసులు నమోదవుతున్నాయి. వీటిని నిరోధించడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. కేవలం వాగ్దానాలకే పరిమితం కాకుండా 50 రోజుల్లోగా విచారణలు పూర్తయి శిక్షలు ఖరారయ్యేలా కఠిన చట్టాలు రావాలి. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి‘ అని పోస్టు పెట్టారు.

# సంపాదకీయం

## వివాదాస్పదంగా మోడీ నిర్ణయాలు !

దేశవ్యాప్తంగా విపక్షాలు మోడీకి వ్యతిరేకంగా ఏ చిన్న అవకాశం వచ్చినా పోరాటానికి దిగుతున్నాయి. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గురువారం హిండెన్ బర్గ్ వెల్లడించిన నివేదికపై చర్యలకు కాంగ్రెస్ ఆందోళనకు దిగింది. ఆదానీ వ్యవహారంపై చర్చించాలని, జెపిసి వేయాలని పట్టుబడుతోంది. పార్లమెంట్ సమావేశాలు ముగిశాయో లేదో, ఆగస్టు 10న అదానీ స్టాక్ మార్కెట్ వ్యవహారంలో హిండెన్ బర్గ్ నివేదిక వెల్లడించిన తాజా అంశాలతో ప్రతిపక్షాలు మరింత రెచ్చిపోయాయి. అదానీ గ్రూప్ సంస్థలు తమ షేర్లను కృత్రిమంగా పెంచేందుకు ఉపయోగించిన విదేశీ నిధుల్లో సెబి చైర్మన్, ఆమె భర్తకు వాటాలు ఉన్నాయని వచ్చిన ఆరోపణల ఆధారంగా కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ఈ ఆరోపణలపై జేపీసీ ఏర్పాటుకు డిమాండ్ చేసింది. అదే సమయంలో కులజనగణన. రిజర్వేషన్లపై కార్యాచరణ ప్రణాళికను ప్రకటించింది. మరో మూడు నెలల్లో జరగనున్న హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్షాలు కమలనాథులను చీకాకు పెట్టేందుకు ఏ అవకాశాన్నీ వదులుకోకూడదని నిర్ణయించాయి. వీటిలో ఒక్క విషయంలో మాత్రం మోడీ వెనక్కి తగ్గారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తరవాత కూడా దూకుడు రాజకీయాలు మొదలు పెట్టినన మోడీ ఏకపక్ష నిర్ణయాలతో సాగుతున్నారు. దీంతో ఇప్పుడు ఒక్క విషయంలో మాత్రం వెనక్కి తగ్గక తప్పలేదు. అదికూడా సొంత ఎన్‌డిఎ పక్షాల నుంచి వచ్చిన వ్యతిరేకత వల్లనే అని గ్రహించాలి. విపక్ష కాంగ్రెస్ వ్యతిరేకించినా పెద్దగా పట్టించుకోలేదు. కానీ సొంత పక్షాల నుంచి వ్యతిరేకత రావడంతో మోడీ తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. రాజకీయాల్లో అదును చూసుకుని ఎదురు దాడులు చేయడం మాత్రమే కాదు, అవసరమైనప్పుడు వెనక్కు తగ్గడం కూడా అవసరం. మోడీ ఇప్పుడు ఈ విధానం అవలంబించినా.. నమ్మడానికి లేదు. ఎందుకంటే పదేళ్లుగా మోడీ ఎదురులేకుండా రాజ్యమే లారు. కేంద్ర మంత్రిత్వ శాఖల్లో మధ్యస్థాయి పోస్టుల్లో సివిల్ సర్వీసు అధికారులను కాకుండా బయటి నుంచి వ్యక్తులను నియమించేందుకు యుపిఎస్‌సి ప్రకటన విడుదల చేసిన మూడు రోజుల్లోనే మోడీ సర్కార్ తన నిర్ణయాన్ని మార్చుకుంది. దాదాపు 45 జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లను నియమించేందుకు యుపిఎస్‌సి ప్రకటన చేసిన వెంటనే కాంగ్రెస్‌తో పాటు బీజేపీ మిత్రపక్షాలు కూడా విరుచుకుపడడంతో వెనక్కి తగ్గ్ని పరిస్థితి ఏర్పడింది. ఈ నిర్ణయం రాజ్యాంగం కల్పించిన దళితులు, ఓబీసీలు, ఆదివాసీల రిజర్వేషన్లకు వ్యతిరేకమని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ తీవ్రంగా విమర్శించారు. బయటి వ్యక్తులను నియమించడం యుపిఎస్‌సి పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రతిభావంతులైన యువకుల హక్కులను దోపిడీ చేయడమేనని, అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం లభించకుండా చేసేందుకే ఈ నియామకాలు చేస్తున్నారని రాహుల్ ధ్వజమెత్తారు. ఎన్డీఏ మిత్రపక్షాలు జనతాదళ్ (యు), లోక్ జనశక్తి (రాంవిలాస్) కూడా ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొమ్మని కోరాయి. అయితే టిడిపి లాంటి పార్టీలు దీనిని పట్టించుకోలేదు. చంద్రబాబు ఏ విషయంలోనూ ఇప్పుడు మోడీని విమర్శించదల్చు కున్నట్లుగా లేదు. అందుకే జిఎస్టీపైనా కూడా నోరు మెదపడం లేదు. మోడీ దృష్టిలో అనుంగు శిష్యుడుగా ఉండాలని కోరుకుంటున్నట్లుగా ఉంది. ఈ క్రమంలో మోడీ కాంగ్రెస్‌తో పాటు, సొంత కూటమి నేతలు కొందరు నిలదీయడంతో వెనక్కి తగ్గారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక న్యాయానికి అనుగుణం గా నియామకాలు జరగాలని అభిలషిస్తు న్నందువల్ల బయటినుంచి వ్యక్తుల నియామకానికి సంబంధించి ప్రకటన వెనక్కు తీసుకోవాలని కేంద్రమంత్రి జితేందర్ సింగ్ యుపిఎస్‌సి చైర్మన్‌కు లేఖ రాశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోడీ ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కూడా కేంద్రమంత్రి ప్రకటించారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత భూసేకరణ బిల్లు, సాగు చట్టాలు, డేటా సంరక్షణ బిల్లు, బ్రాడ్ కాస్ట్ బిల్లుతో పాటు పలు నిర్ణయాలను వెనక్కు తీసుకోవల్సి వచ్చింది. బయటి వ్యక్తులను నియమించాలన్న విషయాన్ని కాంగ్రెస్ హయాంలో కూడా పరిశీలించారని, మోదీ ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని బీజేపీ ఐటీ సెల్ కన్వీనర్ అమిత్ మాలవీయ రాహుల్‌ను విమర్శించిన రెండు రోజులకే ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవడం గమనార్హం. త్వరలో ఎన్నికలు జరుగనున్న హర్యానాలో తమ విజయానికి ఓబీసీలు, దళితులపై పూర్తిగా ఆధారపడుతున్న బీజేపీ రాహుల్ విమర్శతో వెంటనే వెనక్కు తగ్గాల్సి వచ్చిందనడంలో సందేహం లేదు. అంతేగాకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నా మిత్రులకు కోపం వస్తుందన్న భయం కూడా కొద్దిగా ఉండివుంటుంది. దేశంలో మాత్రమే కాదు, మోదీ ప్రభుత్వం అంతర్జాతీయంగా సవాళు ఎదుర్కోవల్సి వస్తున్నది. బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు తర్వాత ఆ దేశ ప్రధానమంత్రి హసీనాకు ఆశ్రయం కల్పించడం భారత్‌కు సమస్యాత్మకంగా పరిణమించింది. ఆమెను ఏ దేశానికి పంపించాలో తెలియక మనం సతమతమవుతుండగా యుద్ధ నేరాల క్రింద ఆమెను విచారించేందుకు బంగ్లా తిరిగి పంపాలని ఆ దేశం నుంచి డిమాండ్ వస్తోంది. ఇక అమెరికాలో అత్యంత కీలకమైన నాటో శిఖరాగ్ర సమావేశం జరుగుతున్న సమయంలోనే మోదీ రష్యాలో రెండు రోజులు పర్యటించి పుతిన్‌ను కౌగలించుకోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.

## పలు కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : గురువారం నాడు ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన గొర్రెల సంగమ అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య యాదవ్ . సోదరుడు సత్యనారాయణ యాదవ్- పద్మ ల కూతురు చి. మౌనిక- నాగరాజు మరియు కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన నల్లపునేని వినోద రావు - రాణి ల ఏకైక కుమారుడు సురేష్- దివిజ హరిత, సాతానిగూడెం గ్రామానికి చెందిన దుద్దుకూరి రంగారావు విజయలక్ష్మి ల ఏకైక పుత్రిక అఖిల-వరప్రసాద్, కామేపల్లి గ్రామానికి చెందిన వాసంశెట్టి వసంతరావు- విజయల కుమారుడు అవినాష్ - రవళి మరియు నెలకొండపల్లి మండలం ఆచార్ల గూడెం గ్రామానికి చెందిన జడ శ్రీనివాసరావు - శ్రీదేవి, ల కుమారుడు వినయ్ కుమార్- పావని ల వివాహ కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరు ఆశీర్వదించారు. అంతేకాకుండా ఇటీవల బావిలో పడి మరణించిన పండితాపురం గ్రామానికి చెందిన ధర్మసోత్ నాగమణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భర్త ధర్మసోత్ కిషన్ ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాసాల మోహన్ రావు, షేక్ ఫతే మహమ్మద్, భానోత్ నరసింహ నాయక్,శీలం పుల్లయ్య కొమ్మినేని శ్రీను, కొమ్మినేని అప్పారావు జక్కంపూడి వెంకటేశ్వర్లు ఇంజ%శీ%వెంకటేశ్వర్లు, జలగం మంగపతి రావు, చిలకల లింగయ్య ఆవుల బాబు ఆవుల కొండయ్య, సుంకనబోయిన సత్యనారాయణ పెద్ద వెంకన్న, మల్లెల అనంత రాములు అంబడి పూడి సత్యం, వధూవరుల బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులు మరియు తదితరులు పాల్గొన్నారు

## మానవ మృగాలును మట్టుబెట్టాలి

### - యూనియన్ జిల్లా నేత జయప్రకాష్ డిమాండ్



జోగులాంబ గద్వాల,తెలంగాణ ముచ్చట్లు: భారత దేశంలోని కోల్ కతా లోని ఆర్ జీ కార్ వైద్య శాలలో జూనియర్ డాక్టర్ పై హత్యాచారానికి పాల్పడిన మానవ మృగాలును మట్టుపెట్టాలని తెలంగాణా రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్(ఐ ఎన్ టి యు సి)జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు విధిస్తే భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని ఆయన మాట్లాడుతూ అన్నారు. అభం శుభం తెలియని చిన్నారుల నుంచి వృద్ధాప్యం లో ఉన్న మహిళల పై అత్యాచారానికి పాల్పడుతున్న మనిషి రూపము లో ఉన్న మానవ మృగాలను వెంటాడి వేటాడి పట్టుకొని న్యాయ స్థానం లో నిలువబెట్టి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, వారిని ఉరి తీయాలని యూనియన్ జిల్లాఅధ్యక్షులు జయప్రకాశ్ డిమాండ్ చేశారు.

## కవితకు మళ్లీ అస్వస్థత

పరీక్షలు నిర్వహించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితను మార్చి 15వ తేదీన ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ తరువాత సీబీఐ సైతం ఆమెను కస్టడీలోకి తీసుకుంది. ఈ రెండు దర్యాప్తు సంస్థల కేసుల్లో కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. బెయిల్ కోసం ఇప్పటికే అనేకసార్లు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం ఆమె బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ కేసులో సీబీఐ కౌంటర్ దాఖలు చేసినా.. ఈడీ ఇంకా కౌంటర్ దాఖలు చేయలేదు. దీంతో పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈసారైనా ఆమెకు బెయిల్ వస్తుందని కవిత, ఆమె కుటుంబ సభ్యులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

## పశ్చిమాసియాలో సంక్షోభాలు ఆందోళనలు

భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరుదేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్సలరీ'లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. 'భారత్-పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్సలరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 ఏళ్ల అనంతరం భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది' అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాని టస్క్ స్పందిస్తూ.. ' చివరకు, 45ఏళ్ల అనంతరం.. భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉంది' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోదీ భేటీ కానున్నారు. ప్రధాని మోదీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కితో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఇండో-పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్




ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు: ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల,దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. మన ప్రాంతానికి ఉత్తర భారత్ నుండి అంతర్రాష్ట్ర దొంగల ముఠా వచ్చి సంచరించుచున్నది కావున ఇంటి యజమానులు ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు కానీ లేక వేరే ఊరికి వెళ్లినప్పుడు మీకు నమ్మకస్తులైన పక్క ఇంటి వారికి గానీ లేదా ధర్మసాగర్ పోలీసు వారికి గానీ సమాచారం ఇచ్చి వెళ్లవలసిందిగా కోరారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదముగా తిరిగినచో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ 87126 85127,లేదా డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని సిఐ తెలిపారు.

## ఖమ్మం డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఐడి కార్డులు ఆవిష్కరణ



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఐడి కార్డులను డిఎమ్ అండ్ హెచ్ ఓ వరికుంట సుబ్బారావు మరియు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ ఐడి కార్డును కలిగి ఉండటం వల్ల మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నుండి సపోర్ట్ మరియు గుర్తింపు లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిస్ట్రిక్ట మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుండెపోగు నరేష్ , వైస్ ప్రెసిడెంట్ ఎం.వినయ్ కుమార్ , సెక్రటరీ రాయండ్ల క్రాంతికుమార్ , ఎండీ సల్మాన్ , జి.కళ్యాణ్ , జి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు .

## జిల్లా వ్యాప్తంగా రైతులతో నిరసనలు

ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో ధర్నా చేసారు. బాన్సువాడలో మాజీ ఎమ్మె ల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నేతృత్వంలో, ఎల్లారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, జుక్కల్‌లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు. కార్యక్రమాలకు పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు హాజరు అయ్యారు. ఇదిలా ఉండగా రైతులకు మద్దతుగా చేపడుతున్న ధర్నాను అడ్డుకునేందుకు సర్కారు యత్నిస్తున్నదని మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి ఆరోపించారు. ధర్నాలో పాల్గొనవద్దని మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులకు పోలీసులు నోటీసులు జారీచేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల కోసం తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలకు అన్నదాతలతో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో కాంగ్రెస్ బండారం బయటపడిందన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి రైతులందరికీ రూ.2లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని చెప్పి మోసం చేయడం సరికాదన్నారు.

## తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్

5.51లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్త షెడ్యూల్ ప్రకారం.. రెండు సెషన్లలో పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటలవరకు రెండో సెషన్‌లో పరీక్షలు జరుగుతాయని టీజీపీఎస్సీ కార్యదర్శి డా.ఇ. నవీన్ నికోలస్ వెల్లడించారు. ఈ పరీక్షలు ప్రారంభానికి వారం రోజుల ముందునుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.-

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలను అందజేయాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలను అందజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రెవిన్యూ అధికారులు, న్యాయవాదులు, నిపుణులతో నూతన రెవెన్యూ చట్టం-2024 ముసాయిదాపై వర్క్ షాప్ నిర్వహించారు. నూతన రెవెన్యూ చట్టం-2024 ముసాయిదా బిల్లు లో పేర్కొన్న అంశాలు, ఈ బిల్లు తీసుకురావడంలో గల ఉద్దేశ్యాన్ని జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం నూతన రెవెన్యూ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమమైన భూ రికార్డుల నిర్వహణను పరిశీలించిన నిపుణుల బృందం నూతన రెవెన్యూ చట్టం- 2024 ముసాయిదా బిల్లును రూపొందించిందని తెలిపారు. నూతన చట్టం రూపకల్పనలో ప్రజలను విస్తృతంగా భాగస్వామ్యం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు, గురువారం వర్క్ షాప్ నిర్వహించినట్లు ఆయన అన్నారు. భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండే విధంగా ముసాయిదా బిల్లుపై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు (రిటైర్డ్%ఒ% సర్వీస్) తమ సూచనలను అందజేయాలని కలెక్టర్ కోరారు. నూతన రెవెన్యూ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే వెంటనే రాతపూర్వకంగా కలెక్టరేట్ కార్యాలయానికి అందిస్తే, వాటిని ఒక నివేదిక రూపంలో సిద్ధం చేసి తుది చట్ట రూపకల్పన కోసం సీసీఎల్ఏ కు సమర్పిస్తామని కలెక్టర్ అన్నారు. వర్క్ షాప్ లో పాల్గొన్న రెవెన్యూ ఉద్యోగులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు తమ సూచనలు సలహాలు తెలిపారు. గ్రామంలోని ఆబాది భూముల రికార్డులు అప్డేట్ చేయాలని, సాదా బైనమా భూముల రిజిస్ట్రేషన్ రుసుం వసూలు చేయాలని, పోజిషన్ కాలం ఉండాలని, అప్పిలేట్ అథారిటీ ఆర్డిఓ స్థాయిలో ఉండాలని వారు అన్నారు. సమగ్ర భూ సర్వే చేపట్టాలని వారు కోరారు. భూ రిజిస్ట్రేషన్ మార్పులు, సంబంధిత గ్రామంలో ప్రచారం చేయాలని వారు తెలిపారు. వారసత్వ ముటేషన్లు ఉచితంగా చేయాలని, రెవిన్యూ రికార్డులు రెవెన్యూ గ్రామాల వారిగా కాకుండా, గ్రామాల వారిగా చేపట్టాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులన్నిటిని పరిష్కరించాలని వారు తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలు కోసం ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, భూ సమస్యల అప్పిలేట్ అథారిటీ జిల్లా స్థాయిలోనే ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని తహసిల్దార్లు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులతో పోలీసుల సమావేశం




వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా పెద్దమందడి గ్రామంలో గణేష్ మండపాల నిర్వాహకులతో వనపర్తి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, కొత్తకోట సిఐ రాంబాబు, పెద్దమందడి ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు గణేష్ మండప నిర్వాహకులతో మాట్లాడుతూ... వినాయక చవితి పండుగ సందర్భంగా పెద్దమందడి మండల కేంద్రంలో గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా, ఏలాంటి ఆవంచనియ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితిలోనూ లౌడ్స్ స్పీకర్స్ (డి జె) వాడకూడదని సూచించారు. నిమజ్జనానికి సంబంధించిన వాహనాల వివరాలను తెలియజేయాలని అన్నారు. శాంతియుత వాతావరణం లో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని పోలీసు అధికారులు నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, సూర్య రవి, రాఘవేందర్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డు గ్రహీత అనిల్ కుమార్ ను అభినందించిన రాజేష్ ఖన్నా



కాజిపేట్, తెలంగాణ ముచ్చట్లు : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన ఫోటోగ్రఫీ పోటీలలో 2024 సంవత్సరానికి గాను ఫోటోగ్రఫీ విభాగంలో పిల్లి అనిల్ కుమార్ గంగాపుత్ర కు మొదటి స్థానం వచ్చినందుకు గాను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టంగుటూరి రాజేష్ కన్నా పుష్పగుచ్ఛా నిచ్చి అభినందించారు. తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొమరవెల్లి మల్లన్న జాతరలో పసుపు జాతర అనే అంశంపై తీసిన ఫోటోలు గాను అనిల్ కుమార్ కు మొదటి స్థానం లో నిలిచాడు. ఈ సందర్భంగా రాజేష్ కన్నా మాట్లాడుతూ అనిల్ కుమార్ రాబోయే రోజులు జాతీయ అంతర్జాతీయ ఫోటోగ్రఫీలో పాల్గొని మరిన్ని అవార్డులు కైవాసం చేసుకోవాలని ఆశించారు.

# ఏలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

## – పెద్దమందడి మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి




వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రుణమాఫీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్దమందడి మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ... రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విడతల వారీగా కాకుండా ఏకకాలంలో రైతులందరికీ రుణమాఫీ చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో అర్హులైన రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని అన్నారు. అనంతరం పెద్దమందడి తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేణు యాదవ్, మాజీ ఎంపీపీ దయాకర్, పెద్దమందడి గ్రామ అధ్యక్షుడు సేనాపతి, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్, దొడగుంటపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి,కొమ్ము చెన్నయ్య, శివారెడ్డి, బలిద్ పల్లి ఆంజనేయులు, చిన్న, శంకర్, మాసన్న, సాయికుమార్, నాగేంద్ర యాదవ్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాట

## – రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలిసి ఆందోళనలు
## – గ్రామాల్లోకి రండి..రుణమాఫీ జరిగిందో లేదో తెలుస్తుంది
## – చేవెళ్లలో ధర్నాలో పాల్గొన్న కెటిఆర్ సవాల్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాటపట్టింది. రేవంత్ సర్కార్ మెడలు వంచి ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ధర్నా చేపట్టింది. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కదంతొక్కారు. అన్ని మండల కేంద్రాల్లో రైతుల కలిసి పార్టీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. కొన్ని చోట్ల పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ.. నిరసన కొనసాగిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేసారు. చేవెళ్లలో సబితతో కలసి కెటిఆర్ ధర్నాకు దిగారు. జిల్లాల్లో నేతలు ధర్నాల్లో పాల్గొన్నారు. రైతు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని పిలిచారు. రుణమాఫీ జరిగిందో.. లేదో గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా చేపట్టింది. చేవెళ్లలో నిర్వహించిన ఈ ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలిపెట్టం' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అంతం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెండపడుతామన్నారు. రైతు రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్కోడా గ్రామానికి వెళ్లానని.. గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. డిసెంబర్ 9 నాడు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫి చేస్తానని సోనియా గాంధీ మీదా ఒట్టు వేసి చెప్పాడని రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రైతుల రుణమాఫి కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుల్ల మీద ఒట్టు పెట్టారని.. రైతు రుణమాఫి చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. 'దేవెళ్ళు కూడా అడుగుతున్నారు.. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని.. మమ్మల్ని మోసం చేశాడని.' అని తనదైన శైలిలో సీఎంపై విరుచుకుపడ్డారు కేటీఆర్. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని.. బ్జడెట్‌లో చూస్తే రూ. 26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైక్‌లు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అసెంబ్లీలో జరిగిన అవమానంపైనా కేటీఆర్ మాట్లాడారు.

# నూతన జంటలకు ఎంపీ రఘురాంరెడ్డి ఆశీర్వాదం



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం పలు వివాహ వేడుకలకు వెళ్లి.. నూతన జంటలను ఆశీర్వదించారు. కూసుమంచి మండలం కొత్తూరు కు చెందిన బజ్జూరి ఉపేందర్ రెడ్డి కుమారుడి వివాహం పాలేరులోని బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా.. ఎంపీ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మంలో కానూరి శ్రీనివాస్ కుమారుడి పెళ్లికి, తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెంలో కొప్పుల దేవయ్య కుమారుడి వివాహ వేడుకకు హాజరై.. కొత్తజంటలను దీవించారు. అలాగే పాతర్లపాడు లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ, కొప్పుల చంద్రశేఖర్, మట్ట గురవయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, సూర్యనారాయణ రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గుర్తు, జెండాను ఆవిష్కరించిన విజయ్

## పార్టీ శ్రేణులతో కలిసి ప్రతిజ్ఞ చేసిన నటుడు

చెన్నై,ఆగస్ట్23 : తమిళ అగ్ర నటుడు, దళపతి విజయ్ రాజకీయ అరంగేట్రంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన పార్టీ తమిళగ వెట్రి కజగం జెండాను, పార్టీ గుర్తును ఆవిష్కరించారు. చెన్నైలోని టీవీకే పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయ్, ఆయన తల్లిదండ్రులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జెండాతో పాటు.. పార్టీ గీతాన్ని కూడా ఆవిష్కరించారు. ఎరుపు, పసుపు రంగుల్లో ఉన్న ఈ జెండాపై రెండు ఏనుగులు అటూ, ఇటూ ఉన్నాయి. పార్టీ జెండా, గీతాన్ని ఆవిష్కరించిన దళపతి విజయ్.. పార్టీ శ్రేణులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. తమ పార్టీ విధానం ఇదీ అంటూ చాటిచెప్పారు. 'మన దేశ స్వాతంత్య్రం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన యోధులను, తమిళ నేల నుంచి వెళ్లి మన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన సైనికులను ఎప్పటికీ స్మరించుకుంటాం. కులం, మతం, ప్రాంతం లింగం పేరుతో జరుగుతున్న వివక్షను మేం తొలగిస్తాం. అందరికీ సమానహక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తాం. సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తాం.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక





# హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఇటీవల మరణించిన ఖమ్మం పోలీస్ కంట్రోల్ రూమ్ లో భాధ్యతలు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ ఏ. వెంకట్రావు కుటుంబ సభ్యులకు రూ. 1,65,000/- భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# దశా దిన కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ జిల్లా రైతుబంధు నాయకులు మంకెన రమేష్ అన్నయ్య మంకెన సీతారామయ్య చనిపోగా గురువారం నాడు చింతకాని మండలం నేరడ గ్రామంలో దశా దినా కార్యక్రమానికి మాజీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎమ్మెల్సీ కొండబల కోటేశ్వరరావు, మాజీ బోనకల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భట్టి శ్రీనివాసరావు, చింతకాని ఎంపీపీ కొవ్వూరి పూర్ణయ్య, దుసరి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## అరూరి రాజు ఆధ్వర్యంలో

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు




చిల్పూర్,తెలంగాణ ముచ్చట్లు: మండలంలోని వంగాలపల్లి గ్రామంలో గురువారం ప్రముఖ సినీ నటుడు, పద్మవిభూషణ్,మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను తెదాపా ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు ఆరూరి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిరంజీవికి వీరాభిమాని అయినా రాజు చిరు బర్త్ డే సందర్భముగా భారీ కేకు కోసి తన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆరూరి రాజు మాట్లాడుతూ చిరంజీవి ఎంతో మందికి ఆదర్శనీయుడని,ఆయన బ్లడ్ బ్యాంకు,ఐ బ్యాంకు ద్వారా ఎంతో మంది ప్రాణాలు కాపాడారని, ఆయన చేసిన ప్రజా సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.అంతటి గొప్ప వ్యక్తి పుట్టినరోజు వేడుకలు జరుపడం తనకు ఆనందంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా తన అభిమాన హీరో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కుక్కలా మోహన్,గుడిపాటి రాజు,చింత రాజు,జిట్టా యాదగిరి, రాజారపూ రాజు,భూమరాజు,తెలంగాణ తెలుగుదేశం నాయకులూ,పార్టీ అభిమానులు, చిరంజీవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా జర్నలిస్టులపై దాడి చేసిన దోషులను శిక్షించాలి




వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: నాగర్ కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇద్దరు మహిళ జర్నలిస్టులపై కొందరు దుండగులు దాడికి పాల్పడటంపై వనపర్తి జిల్లా టీయూడబ్ల్యూజే జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం రాత్రి వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో జర్నలిస్టులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా టీయూడబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షులు బక్షి శ్రీధర్ మాట్లాడుతూ సీఎం సొంత గ్రామంలో మహిళా జర్నలిస్టులపై దాడి చేయటం జర్నలిస్ట్ లోకాన్నిఆవేదనలో ముంచిందన్నారు. పోలీసులు దుండగులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని శ్రీధర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామంలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు ఏ విధంగా జరుగుతున్నాయే అర్థం చేసుకోవచ్చని చెప్పారు. ఈ అంశంపై పూర్తి విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించి జర్నలిస్టులకు క్షమాపణలు చెప్పాలని కోరారు.ఇలాంటి సంఘటనలు అమరావృతం కాకుండా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టియూడబ్ల్యూజే 143 యూనియన్ నాయకులు దిండి నగేష్, రాష్ట్ర నాయకులు వి. నరసింహ రెడ్డి.మోడల చంద్రశేఖర్, జానాయ్య , సుంకరి రమేష్,గోర్ల రాజు, శ్రీనివాస్ యాదవ్, ఈశ్వర్, రాము అశోక్ కుమార్ రెడ్డి శ్రీను జియా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బైకు దొంగలు అరెస్ట్

## - దొంగిలించిన ఆరు బైకులు స్వాధీనం
## - ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కు తరలించిన పోలీసులు




స్టేషన్ ఘనపూర్: తెలంగాణ ముచ్చట్లు : గురువారం రోజు ఉదయం పై అధికారుల ఉత్తర్వుల మేరకు ఏ కుమార్ సిబ్బందితో రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర సెర్చ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులను వారి దగ్గర ఉన్న బైకులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం స్థానిక సీఐ జి వేణు మాట్లాడుతూ వీరిని విచారించగా బండి శ్రీకాంత్ తండ్రి కుమార్ (28) పల్లగుట్ట గ్రామం చిల్పూరు మండలానికి చెందిన వ్యక్తిగాను శివరాత్రి ప్రవీణ్ తండ్రి సారయ్య, గా రెండవ వ్యక్తి గుర్తించినట్లు చెప్పుకొచ్చారు.స్టేషన్ ఘనాపూర్ గ్రామం మండలం స్టేషన్ ఘనపూర్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించామని ఇవే కాకుండా వారి వద్ద గతంలో చాగల గ్రామంలో ఒక బైకును దొంగిలించారని అదే కాకుండా హీరో హెూండా బైకును గత దొంగిలించి గుర్తించామన్నారు కాజిపేట్ బోడగుట్ట వద్ద రెండు బైకులను నల్గొండ జిల్లాలోని నూతకల్ వద్ద ఒక బైకును దొంగిలించిన ఈ బైక్ లను (ఐ )తమ్మడపల్లి గ్రామానికి చెందిన వినోద్ కుమార్ అలియాస్( ముని) తండ్రి ఎల్లయ్య వద్ద కుదోపెట్టినట్టుగా గుర్తించమన్నారు. ఇద్దరి దగ్గర మొత్తం ఆరు బైక్లను స్వాధీనం చేసుకుని ఒక లక్ష 50,000 రూపాయల విలువ ఉంటుందని అన్నారు ఇట్టి ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టుగా సి ఐ జి వేణు వెల్లడించారు. చాకచక్యంతో దొంగలను పట్టుకున్న ఎస్సై వినయ్ కుమార్ పోలీస్ సిబ్బంది ప్రసాద్ మారుతి కుమార్ శ్రీనివాస్ లను అభినందించారు

# మంచిర్యాలలో హైటెక్ వ్యభిచారం

## - గుట్టురట్టు చేసిన స్థానిక పోలీసులు
## - దాడి చేసి పలువురి అరెస్ట్

మంచిర్యాల,ఆగస్ట్22: మంచిర్యాల నగరం నడి బొడ్డున గత కొన్నేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న హైటెక్ వ్యభిచార రాకెట్ ను మంచిర్యాల పోలీసులు గుట్టురట్టు చేసారు. మంచిర్యాల కేంద్రంలోని ఏసీపీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ప్రకాష్ వివరాలను వెల్లడించారు. ఎల్ఐసీ ఆఫీసు సమీపంలో ఇంట్లో గత కొంత కాలంగా అత్యంత గోప్యంగా నడుస్తున్న ఈ వ్యభిచారం గృహంపై మంచిర్యాల సీఐ బన్సీలాల్ తన సిబ్బందితో చాకచక్యంగా దాడి చేసి కొంత మంది విటులను అదుపులో తీసుకున్నారని తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల పట్టణం చున్నం భట్టి వాడకు చెందిన కరుణాకర్ అనే వ్యక్తి షార్ట్ ఫిల్మ్ పేరుతో ఆర్థికంగా ఈబ్బందులు ఎదుర్కొంటున్న అందమైన యువతులను మాయమాటలతో మోసం చేసి వారిని వ్యభిచారంలోకి దింపి వారి జీవితాలను రోడ్డు పాలు చేస్తున్నాడని తెలిపారు. కరుణాకర్ బెల్లంపల్లి కి చెందిన మరో వ్యక్తిని మేనేజర్ గా పెట్టుకొని అతని ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల వారికి వాట్సప్ ద్వారా ఈ అమ్మాయిల ఫోటోలు షేర్ చేస్తూ వ్యభిచార గృహం నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మంచిర్యాల సీఐ బన్సిలాల్ చాకచక్యంగా దాడి చేసి ఏడుగురు విటులను అరెస్టు చేశారు. వారు నవీన్ బెల్లంపల్లి, దేవ పోషమల్లు, గండి రమేష్ రామకృష్ణ పూర్, కొలిపాక రాజశేఖర్ హామలివాడ, గొల్లపల్లి శేఖర్, నస్పూర్ తో పాటు రూ.12 వేల రూపాయలను, ఏడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు.



# గట్లఖానాపురం , బుగ్గపల్లి తండాలో రెండు డెంగ్యూ కేసులు నమోదు

- శానిటేషన్ చేసి వైద్య సేవలు అందించిన సిబ్బంది
- ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి
- పిహెచ్‌సి వైద్యాధికారి మంజుల

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: పెద్దమందడి మండల పరిధిలోని గట్లఖానాపురం, బుగ్గపల్లి తండాలో రెండు డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు జిల్లా అదనపు మలేరియా అధికారి శ్రీనివాస్ జి తో పాటు వైద్య సిబ్బంది ఆయా గ్రామాలకు వెళ్లి డెంగ్యూ తో బాధపడుతున్న వారిని రక్షించి వైద్య సేవలు అందించారు. వారి నుంచి రక్తనమూనాలు సేకరించారు. పాజిటివ్ కేసులు నమోదైన ఇండ్లకు సమీపంలోని 500 మీటర్ల పరిధిలోపల అన్ని నివాస గృహాలకు పైరేత్రియం స్ప్రే పిచికారి చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి మంజుల మాట్లాడుతూప్రజలు డెంగ్యూ బారినపడకుండా దోమలు పుట్టకుండా చూసుకోవాలని ఇంటి పరిసరాలలోవర్షపు నీరుఎక్కువ రోజు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి బోండాలు, పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పిహెచ్‌సి సూపర్‌వైజర్ ఓం ప్రకాష్, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కృషితో పామిరెడ్డిపల్లిలో విద్యుత్ లోవోల్టేజీ సమస్య తీరింది

## - మండల కాంగ్రెస్ నాయకులు మద్దిర శ్రీశైలం



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృషితో పామిరెడ్డిపల్లి గ్రామంలో గత 5 సంవత్సరాల నుంచి ఏర్పడిన విద్యుత్ లో వోల్టేజీ సమస్య పరిష్కారం లభించిందని మండల కాంగ్రెస్ నాయకులు మద్దిర శ్రీశైలం తెలిపారు. గ్రామంలో లో వోల్టేజ్ సమస్యతో రైతులు ఇబ్బందులకు గురి కావడంతో పాటు గ్రామంలో తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే పామిరెడ్డిపల్లి కి సబ్ స్టేషన్‌ను మంజూరు చేయించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే మేఘారెడ్డి కృషికి రుణపడి ఉంటామని గ్రామ కాంగ్రెస్ నాయకులు చందు, నరేష్, రఘు గౌడ్, శాకత్ భాస్కర్ రెడ్డి, విష్ణు, తదితరులు ఉన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

### విద్యుత్ కార్మికుల సమస్యలు పట్టించుకోకపోతే

# రాష్ట్రాన్ని అంధకారం చేస్తాం...



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** హైదారాబాద్ తెలంగాణా విద్యుత్ సంస్థలైన ఎన్.పీ.డి.సి ఎల్ మరియు ఎస్ పి డి సి ఎల్ ల లో సుమారు 1.607 మంది అసైన్ మెంట్ కర్మికులు పని చేస్తున్నా,గడిచిన 5 సంవత్సరాల్లో విద్యుత్ ప్రమాదాలు జరిగి 64 మంది చనిపోయారని, వీరిలో ఎవరికి నష్ట పరిహారం గానీ, కుటుంబ సభ్యులలో ఉద్యోగాలు కూడా ఏ ఒక్కరికీ ఇవ్వలేదని, ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర అద్యక్షులు ఈశ్వర్ రావు ఆరోపించారు. ముగ్గురు కార్మికులు విధి నిర్వహణలో కరెంట్ షాక్ తగిలి చేతులు కోల్పోయారు. వీరికి కనీసం హాస్పిటల్ ఖర్చులు కూడా ఇవ్వకపోవడం చాలా దుర్మార్గమైన విషయమన్నారు. గురువారం ఇంద్రా పార్క్ లో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్షలో హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ పోల్ మీద పని చేస్తున్న మరో 6 గురు కార్మికులు కింద పడి వెన్నెముక విరిగి శాశ్వతంగా మంచానికే పరిమితమై, సంసార జీవితానికి పనికి రాకుండా, జీవచ్ఛవంలా బ్రతుకుతున్నారు. వీరితో పాటు మరో 43 మంది కార్మికులు విద్యుత్ షాక్ కు గురయ్యారు. వీరిలో ఎవరికి వైద్య ఖర్చులు కూడా ఇవ్వలేదు. ఇదెక్కడి ప్రభుత్వం. ప్రభుత్వానికి అసలు చిత్త శుద్ధి ఉందా అని నిలదీశారు. కార్మికులందరూ ఐ టి ఐ ఎలక్ట్రికల్ చదువుకొని విద్యుత్ సంస్థలో ఉద్యోగం కోసం వచ్చారు. ఈ అన్మేండ్ కార్మికులు విద్యుత్ వినియోగ దారులకు రైతులకు మెరుగైన సేవ చేయటానికి వచ్చారు. క్షణం కరెంటు పోకుండా చూస్తారు. ఎంతో రిస్క్ తో పని చేస్తుంటారు. అందుకే 65 సంవత్సరాల్లో 64 మంది యువకులు తమ ప్రాణాలను విద్యుత్ సంస్థ కోసం బలి చేసినా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోక పోవడం సిగ్గుచేటన్నారు. ఆన్ లైన్ కార్మికులకు న్యాయం అన్యాయం జరిగితే సహించమని, న్యాయం చేయక పోతే మరిన్ని పోరాటాలకు సిద్దమవుతమని, విద్యుత్ సోద నుండి సి.ఎం డి నీ పిలిపించి, రాష్ట్రాన్ని అంధకారం చేయక తప్పదన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. చివరికి అందరినీ రక్షించేది పోరాటం.. పోరాటం ద్వారానే ప్రతీ ఒక్కరూ భాగస్వాము లవుతారన్నారు. రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేడు విద్యుత్ సంస్థల ద్వారా రక రకాల సబ్సిడీలు ఇస్తున్నారు. కానీ విద్యుత్ రంగం భవిష్యత్తు, సంస్థను కపడుకోలేక పోతుందని, చనిపోయిన చేతులు పోగొట్టుకున్న కార్మికులకు, శాశ్వతంగా అంగ వైఫల్యం ఏర్పడిన కార్మికులకు విద్యుత్ సంస్థ చిన్న చూపు చూస్తూ, నష్ట పరిహారం అందజేయకుండా ఇద్దరు లేదా ముగ్గురు కార్మికులకు 2లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంటుందని యాజమాన్యం ఏం చేస్తుందన్నారు. ఇన్ని ప్రమాదాలకు కారణమైన గతంలో సి ఎం డి గోపాల్ రావు కనీస విచారణ కూడా జరుపలేదన్నారు. రాష్ట్ర జనరల్ సెక్రటరి గోవర్ధన్ సి ఐ టి యు నాయకులు పూర్ణ చారి, బానోత్ రవి ప్రసాద్ రావు లు కార్మికుల సమస్యల పై ప్రసంగించారు. అన్ని జిల్లాల నుండి కార్మికులు హాజరయ్యారు. కార్మికులకు అధికారుల వేధింపులు ఆపాలని ప్లెక్సిలతో నినాదాలు చేశారు.

# ప్రధాని మోదీ, ఆదానీ కలిసి దేశాన్ని కొల్లగొడుతున్నారు..

**- ఆదానీ ఆస్తులపై సమగ్ర విచారణ జరిపించాలి..**
**- జాయింట్ పార్లమెంట్ కమిటీ ఏర్పాటు చేయాలి.**
**- సెబీకి అవినీతి మరకంటుకోవడం దారుణం**
**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, వ్యాపారవేత్త ఆదానీ కలిసి దేశాన్ని ఇష్ట రాజ్యాంగా కొల్లగొడుతున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. ఆదానీ అక్రమాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గన్ పార్క్ వద్ద జరిగిన నిరసన ర్యాలీలో వెలిచాల రాజేందర్ రావు, మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ స్వతంత్ర వ్యవస్థగా వ్యవహరించే సెబి కి అవినీతి మరక అంటడం దారుణమని పేర్కొన్నారు. సెబీ చీఫ్ మాధవి బుక్, ఆమె భర్త ఆదానీ కంపెనీలో షేర్లు కలిగి ఉండడం, పెట్టుబడులు పెట్టడం ప్రజాస్వామికమని మండిపడ్డారు. ఆదానీ కంపెనీ నుంచే సెబీ చీఫ్ మాధవి బుక్కు ఈమెయిల్ కు షేర్ల కొనుగోలు స్టాక్స్, ప్రాఫిట్, డివిడెండ్ల వివరాలతో అనేక మెయిల్స్ రావడం శోచనీయమని పేర్కొన్నారు. సెబి అనే సంస్థ ఆవగింజంత అవినీతికి పాల్పడకుండా దూరంగా ఉండాలే గాని, ప్రధాని నరేంద్ర మోడీ శిష్యుడు ఆదానీ కంపెనీలో పెట్టుబడులు పెట్టడం దారుణమని మండిపడ్డారు. ఇలాంటి వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా అవినీతికి దూరంగా ఉ




ండాల్సిన సెబి అవినీతిలో కూరుకుపోవడం ప్రపంచ చరిత్రలోనే రికార్డు అని అభివర్ణించారు. ఆదానీ, సెబీ చైర్మన్ అవినీతిపై విచారణ జరిపించేందుకు జాయింట్ పార్లమెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన ప్రధాని నరేంద్ర మోడీ, ఆదానీ అక్రమాలను విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఆదానీపై విచారణ జరిపి చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గేదే లేదని కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు.

# జలల్ పూర్ లో రుణమాఫీ ఫిర్యాదుల స్పెషల్ డ్రైవ్



**బాల్కొండ నియోజకవర్గం, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల చొప్పున పంట రుణమాఫీ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి గత మూడు దఫాలలో రెండు లక్షల రూపాయల లోపల పంట రుణాలు కలిగి ఉన్న కుటుంబాలకు రుణమాఫీ చేపట్టడం జరిగిందని బాల్కొండ తహసిల్దార్ అడప శ్రీధర్ తెలిపారు. గురువారం రోజున రెవెన్యూ, వ్యవసాయ శాఖ మరియు పోలీసు శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో జలాల్పూర్ లో రైతు రుణమాఫీకి సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రెండు లక్షల లోపు పంట రుణాలు కలిగి ఇంకా రుణ మాఫీ కాని రైతుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ వివిధ సాంకేతిక కారణాలవల్ల రెండు లక్షల రూపాయల లోపల పంట రుణాలు కలిగిన కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదని అటువంటి వారి కోసం మండల కేంద్రంలో కూడా ఒక రుణమాఫీ ఫిర్యాదుల నమోదు కేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. భార్యా భర్తలు మరియు వారి మైనర్ సంతానమును కలిపి ఒక కుటుంబంగా పరిగణిస్తారు. కావున రెండు లక్షల రూపాయల లోపు లోన్ కలిగిన రైతు కుటుంబాలకు ఎవరికైనా రుణమాఫీ జరగనట్లయితే రుణమాఫీ ఫిర్యాదుల కేంద్రంలో అధికారులను సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని ఈ సందర్భంగా రైతులను కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో బాల్కొండ ఎస్సై బీ నరేష్, ఎం ఆర్ ఓ శ్రీధర్, మండల వ్యసాయ అధికారిని లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారిని రేష్మ, మరియు రైతులు పాల్గొన్నారు.

# సమాజం శ్రేయస్సు కోసం తపించిన మహనీయుడు రాజ బహద్దూర్ వెంకటరాంరెడ్డి

**- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**




**కరీంనగర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :** సమాజ శ్రేయస్సు కోసం తపించిన మహనీయుడు, విద్యాదాత, స్ఫూర్తి ప్రదాత రాజబహద్దూర్ వెంకటరాంరెడ్డి అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు . కరీంనగర్ లోని ఆర్ బి వి ఆర్ ఆర్ చౌరస్తా లో గురువారం రోజున రాజా బహదూర్ వెంకట రామ రెడ్డి జయంతి వేడుకలు జరిగాయి. ఇట్టి జయంతి వేడుకల్లో గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని రాజా బహదూర్ వెంకట రామ్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య ద్వారానే సమాజంలో మెరుగైన మార్పు సాధ్యమని, సొంత నిధులతో విద్యా సంస్థలు నెలకొల్పి ఎందరికో విద్యాప్రదాతగా నిలిచిన మహానుభావుడు రాజబహద్దూర్ వెంకటరాంరెడ్డి అని కొనియాడారు.జీవితాంతం పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన నిరాడంబర వ్యక్తి, ఈ తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. హైదరాబాద్ లో శాంతి సామరస్యాన్ని పెంపొందించిన గొప్ప అధికారిగా వెంకటరాంరెడ్డి కి పేరుందని, ఆయన సమాజానికి చేసిన సేవ, కృషి మరవలేనిదన్నారు. హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేసి విద్య కోసం వచ్చిన ఎంతోమందికి ఆశ్రయం కల్పించిన గొప్ప మహనీయుడన్నారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో నాయకత్వం వహించిన చాలామంది, రెడ్డి హాస్టల్ లో ఉండి విద్యను అభ్యసించిన వారేన్నారని, సాయుధ పోరాట నాయకుడు రావి నారాయణరెడ్డి నుంచి పూర్వ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు వరకు ఎంతో మంది మహనీయులు రెడ్డి హాస్టల్ లో ఉండి చదువుకున్నారని, . వెంకటరాంరెడ్డి సంపాదించిన ప్రతిపైసా పేదల కోసమే వెచ్చించారన్నారని తెలిపారు. సంఘసేవకునిగా, విద్యాదాతగా, కులమతాలకు అతీతంగా విశేష సేవలు అందించిన వెంకటరాంరెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ మహనీయుడు రాజబహద్దూర్ వెంకటరాంరెడ్డి జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలొ బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనకొండ నాగేశ్వర్ రెడ్డీ బిజేపి ఎలాక్షన్ మేనేజ్ మెంట్ కన్వినర్ బండా రమణ రెడ్డి బిజేపి జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారయణ రెడ్డి కిసాన్ మొర్చ రాష్ట్ర నాయకులు మోతే గంగారెడ్డి జితేందర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శిబిరం లక్ష్మి కాలనీ లో




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ( చర్ల ), తెలంగాణ ముచ్చట్లు :** డాక్టర్ శ్రీధర్ మెడికల్ ఆఫీసర్ చర్ల ఆధ్వర్యంలో లక్ష్మీ కాలనీలో ఆధ్వర్యంలో లక్ష్మీకాలనీలో ఆరోగ్య సిభిరం నిర్వహించటం జరిగినది. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ఎవరికైనా జ్వరం వచ్చినట్లైతే ఆలస్యం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చర్లకు లేదా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్లకు వెళ్లాలని జ్వరాన్ని అశ్రద్ధ చేయొద్దని తెలియజేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు కుట్టకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఆరోగ్య శిబిరంలో 52 మంది చిరువ్యాధులకు వైద్యం అందుకున్నారు. జ్వరంతో బాధపడుతున్న ముగ్గురికి రక్త పరీక్షలు చేసి వైద్యం అందించడం జరిగినది. ఆరోగ్య శిబిరం అనంతరం ఆశా కార్యకర్తలు డ్రై డే ఆక్టివిటీ చేస్తుండగా ఆ కార్యక్రమాన్ని కూడా డాక్టర్ శ్రీధర్ పరిశీలించి తగు చూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మి , హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వేణుగోపాలకృష్ణ, హెల్త్ సూపర్వైజర్ ఎం వి ఆర్ ప్రసాద్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన



**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ ముచ్చట్లు :** జూలూరుపాడు మండలంలోని చింతల తండా, బేతాలపాడు, మాచినేని పేట తండా, కొమ్ము గూడెం పంచాయతీలలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పర్యటన, రైతులకు మునగ మొక్కల పంపిణీ, మాచినేని పేట తండా పంచాయతీ పరిధిలోని చిన్న తండా, బేతాళపాడు పంచాయతీ పరిధిలోని శిదిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాలుపరిశీలన, కొ మ్ముగూడెంలో విధుల వస్తాలో ఉన్న పశువైద్యశాల భవనాన్ని పరిశీలన, అధికారులకు పలు సూచనలు, ఆయన వెంట డిఆర్డిఏ పిడి విద్యా చందన ఉన్నారు.

# రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, **తెలంగాణ ముచ్చట్లు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం ఎమ్మార్వో ఆఫీస్ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన మాట్లాడుతూ అడ్డగోలు ఆంక్షలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ రణం. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు జూలూరుపాడు మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద "బీఆర్ఎస్ రైతు ధర్నా" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ రైతు రుణమాఫీ ఒక పెద్ద మోసం, కాంగ్రెస్ పూర్తి చేశామని చెప్పుకుంటున్న 2 లక్షల రుణమాఫీ పూర్తిగా బోగస్, మేనిఫెస్టోలో మాట ఇచ్చి చేసిన అతి పెద్ద మోసం. దారుణమైన దగా..! ఒకమాయ. కాంగ్రెస్ ఎన్నికల్లో రైతు రుణమాఫీ చేస్తానని చెప్పింది 40 వేల కోట్లు, ఎస్ఎల్బీసీలో చెప్పింది 49 వేల 500 కోట్లు, కేబినెట్ లో చెప్పింది 31 వేల కోట్లు, బడ్జెట్ లో చెప్పింది 26 వేల కోట్లు, మొన్న ప్రకటించింది మాత్రం 17,900 కోట్లు.కానీ ఇప్పటిదాకా రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు, కానీ ముందు చెప్పిన రైతుల లెక్క 47 లక్షలు అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రకటించినట్టుగా చేసిన రుణమాఫీ 17,934 కోట్లు, లబ్ది చేకూరింది కేవలం 22 లక్షల రైతులకు మాత్రమే.బీఆర్ఎస్ మొదటిసారి చేసిన లక్ష రుణమాఫీలోనే 35 లక్షల మంది రైతులకు..17 వేల కోట్లమాఫీ జరిగింది.అప్పుడు లక్షవరకు రుణమాఫీ చేస్తేనే 17వేల కోట్లు అయినప్పుడు ఇప్పుడు 2 లక్షలమాఫీకి 18వేల కోట్లుమాత్రమేనా? ఈ ఒక్కమాట చాలు కాంగ్రెస్ చేసిన మోసం ఏంటో చెప్పడానికి.రైతు రుణమాఫీ, రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు రైతుల నేరుగా రైతు ఖాతాల్లోకి వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. ఏక కాలంలో రుణమాఫీ అని మొత్తం మూడు విడతల్లో మమ అనిపించారు. మళ్ళీ దీనికి అడ్డమైన షరతులు, ఆంక్షలు. రేషన్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగం, ఇన్కమ్ టాక్స్, పాస్ బుక్ లో పేర్లు లేవంటూ కుంటి సాకులతో రైతులను మోసం చేస్తున్నారు. కొర్రీలు..కోతలు పెట్టి అన్నదాతలను నిండాముంచారు. అర్హులైన రైతుల్లో పావుశాతం మందికి కూడా మాఫీ కాలేదు..! 75 శాతం మందికి ఎగ్గొట్టి%ా% అరకొరగా చేసిన రుణమాఫీని గొప్పగా చెప్పు కోవడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం. సవాలక్ష కొర్రీలు.. దిక్కుమాలిన ఆంక్షలతో లక్షలాది మంది రైతులకు తీరని అన్యాయం చేసిందు సీఎం రేవంత్.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు అందోళలు, నిరసనలు మొదలు పెట్టారు. బ్యాంకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగి తిరిగి రైతులు మొర పెట్టుకుంటున్నా పట్టించుకునే నాధుడు లేడు. డెడ్ లైన్లు, అడ్డగోలు మాటలతో రుణమాఫీ ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.ఎన్నికల హామీల్లో భాగంగా డిసెంబర్ 9 తేదీన. ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తాం. రేపే బ్యాంకులకు ఉరికురికి లోన్ తెచ్చుకోండని చెప్పి ఇప్పుడు కేవలం 17,934 కోట్లు రూపాయలు. 22 లక్షల 37వేల 848 మంది రైతులకు మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారు.లక్షలాది మంది రైతులు ఆందోళనలో ఉంటే. కాంగ్రెస్ పార్టీ సంబరాలు చేసుకుంటుంది. రైతు భరోసాను ఎగగొట్టి రైతు రుణమాఫీ పేరిట చేసిన డ్రామా ఫెయిలైపోయింది. కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ రైతన్న తిరగబడటానికి సిద్ధంగా ఉన్నాడు. రేపటి నుంచి కాంగ్రెసోళ్లు ఊళ్లల్లో తిరగలేని పరిస్థితి ఉంటది. రుణమాఫీ మొత్తం అయ్యిందంటూ సీఎం రేవంత్ రెడ్డి ఓ వైపు ప్రగల్భాలు పలుకుతుంటే%ా% మరోవైపు మంత్రులు మాత్రం రుణమాఫీ ప్రక్రియ పూర్తి కాలేదంటున్నారు. ఇంకా కొనసాగుతుందని చెబుతున్నారు.మొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల 2 లక్షల రుణం మాఫీ అయ్యిందని అన్నారు. సాంకేతిక కారణాలతో పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఇంకో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రూ. 12 వేల కోట్లు ఇంకా రైతుల ఖాతాలో వేయాల్సి ఉందని అంటాడు. ఇక డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు రైతుల ఖాతాల్లో రూ. 7500 కోట్లు మాత్రమే జమ అయ్యిందంటారు.ప్రభుత్వం చెప్పిన లెక్కల్లోనే ఇంత తేడా ఉంది అంటేఅసలు ఈ ప్రభుత్వానికి ఎంత రుణమాఫీ అయ్యిందో తెలుసాలేదా ఏదీ నిజంఎవరినీ నమ్మాలి అందుకే లక్షలాది మంది రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరికీ రూ. 2 లక్షలు రుణమాఫీ అయ్యేదాక ఆగేది లేదు, కాంగ్రెస్ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాం.మాజీ జడ్పిటిసి భూక్యా కళావతి, మాజీ మండల అధ్యక్షులు చావా వెంకటరామారావు సొసైటీ డైరెక్టర్ భూక్యా జోహార్ లాల్, లకావత్ హేమ్లు, జెఎన్టియుహెచ్ రాష్ట్ర అధ్యక్షులు మందా రంజిత్, భూక్యా సేవా, బానోత్ చిన్న, గుమ్మడి వెంకటేశ్వర్లు, లాకావత్ చిన్న, బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మహేష్, లవకుమార్, అశోక్ మరియు రైతులు తదితరులు నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు పాల్గొన్నారు.

# గంజి వాగు బ్రిడ్జిని సత్వరమే వినియోగంలోకి తీసుకురావాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- బోయినిపల్లి జడ్పీ స్కూల్ భవనం,పీహెచ్ సీ లు ఆకస్మిక తనిఖీ**



ఉమ్మడి కరీంనగర్, **తెలంగాణ ముచ్చట్లు :** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రం నుంచి వేములవాడ రోడ్డులో గల గంజి వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంజి వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనులు ఎక్కడి దాకా పూర్తి అయ్యాయో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అక్కడి నుంచి నేరుగా బోయినిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని తరగతి గదులు, టాయిలెట్స్ తదితర పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కావాల్సిన మరమ్మత్తులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డీఈఓ రమేష్ కుమార్ ను ఆదేశించారు. నూతన విద్యాలయాన్ని అక్కడికి తరలించి, అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. రక్త పరీక్షల గది, ఫార్మసీ గది, లేబర్ రూంలను పరిశీలించారు. అనంతరం ఓపీ రిజిస్టర్ తనిఖీ చేసి, ఎంత మంది రోగులు వచ్చారు? ఎందరికి రక్త పరీక్షలు చేశారని డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 10 గంటల వరకు 11 మంది రాగా, ఒకరికి రక్త పరీక్ష చేసినట్లు కలెక్టర్ దృష్టికి డాక్టర్ తీసుకెళ్లారు. మందులు, టెస్ట్ కిట్లు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ వినోద్, స్థానిక ఎంపీడీఓ భీమా జయశీల, వైద్యాధికారి రేణుక, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూస రవీందర్, అక్కెనపల్లి ఉపేందర్, సంబ లక్ష్మీరాజం, ప్రజా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# రైతు రుణమాఫీ రైతుబంధు ఇంతటితో సరా...??



వెంకటాపురం, **తెలంగాణ ముచ్చట్లు :** వెంకటాపురం మండల కేంద్రంలోని గురువారం రోజున బిఆర్ఎస్ నాయకులు మరియు రైతుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడిచిన హామీలను ఏది కూడా పూర్తిగా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు ఖరీఫ్ సీజన్ సగం కాలం గడిచిపోయినప్పటికి ఇంతవరకు రైతు బందు కానీ రుణమాఫీలు కాని ఏది కూడా పూర్తిగా అమలు చేయకుండా ఆ పథకాలకు తూట్లు పెడుతూ తూతుమంత్రంగా ఆ పథకాలు కొనసాగిస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికీ సహాయం అందకపోతే వ్యవసాయాలు చేసేది ఎట్లా అని తమ గోడు వెళ్ళ బుచ్చుతున్నారు ఈ సమస్యపై వెంకటాపురం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు అనంతరం ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల తహసీల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి మండల అధ్యక్షుడు గంప రాంబాబు అధికార ప్రతినిధి దర్ర దామోదర్ చిడెం రవికుమార్ కొప్పుల వినోద్ మరియు రైతులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం అధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**- జిల్లాలోని నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**




ఉమ్మడి కరీంనగర్, **తెలంగాణ ముచ్చట్లు :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈనెల 25 న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ రాజన్న సిరిసిల్ల అద్వర్యంలో వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్ లో, (రెండవ బై పాస్, రిలయన్స్ మార్ట్ ఎదురుగా) మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్,వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సెస్సీ/ ఇంటర్/డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులకు నెలకు రూ. 12 వేల నుండి రూ.40 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్,కరీంనగర్, సిరిసిల్ల,వేములవాడ పట్టణాలకు చెందిన ప్రముఖ కంపనీలు పాల్గొంటున్నాయన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లోని అర్హత,ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా,విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో రాజన్న సిరిసిల్ల జిల్లా లోని వేములవాడ,మహా లింగేశ్వర గార్డెన్ లో ఈనెల 25 న ఉదయం 10.00 గంటలకు జరుగు మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరుకావాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. మరిన్ని వివరాలకు 9963357250, 9885346768 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# 9 డివిజన్ బంజారా తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి నేతలు



కరీంనగర్ జిల్లా **తెలంగాణ ముచ్చట్లు :** కరీంనగర్ నగరపాలక సంస్థ 9వ డివిజన్ లో జరిగిన బంజారా తీజ్ ఉత్సవాల్లో బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ బంజారా తీజ్ ఉత్సవాలు జరుపుకుంటున్న సోదర సోదరీమణులందరికీ బిజెపి పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. స్థానిక నేత రాజేందర్ నాయక్ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పసుపులేటి శివానందం, మాసం గణేష్, కార్పొరేటర్ కాసర్ల ఆనంద్, తనకు సాయి కృష్ణ , అనిల్ నాయక్ 9వ డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల అధ్వర్యంలో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

**- రక్తదానం చేసి మొక్కలు నాటిన చిరు అభిమానులు**




వేములవాడ, **తెలంగాణ ముచ్చట్లు :** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో గురువారం మెగాస్టార్, పద్మ విభూషణ్ గ్రహీత, ప్రముఖ తెలుగు సినీ అగ్రహీరో కొణిదెల చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చిరు అభిమానులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన అభిమానుల్లో దురిశేటి అరుణ్ తేజాచారి (83 సార్లు), బొజ్జ సోజన్ (20సార్లు ), బాణాల గోపి (16సార్లు ), మామిడాల విజయ్ (11సార్లు ), తదితర చిరు అభిమానులు రక్తదానం చేసి, మొక్కలు నాటారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# గ్రామసభలు నిర్వహించి.. గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి

## - ప్రతి నీతి బొట్టుని వృధా కాకుండా నిలువరిద్దాం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, తెలంగాణ ముచ్చట్లు :** ఈ నెల 23న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న గ్రామసభలను జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో విజయవంతం చేయాలని, ప్రతి నీటి బుట్టుని వృధా కాకుండా ఆపుదామనిహొజిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గురువారం అనంతపురంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ నెల 23న రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామపంచాయతీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న గ్రామసభలకు సంబంధించి జిల్లాలోని సంబంధిత అధికారులు సంసిద్ధతపై జిల్లా కలెక్టర్ అన్ని మండలాల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 23వ తేదీన జరిగే గ్రామసభలలో ఆయా మండల ప్రత్యేక అధికారులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజాస్వామ్య పద్దతిలో గ్రామసభలు నిర్వహించి.. గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవడం జరుగుతోందన్నారు. గ్రామ సభలకు అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను, సామాజిక బాధ్యత వహించే ప్రతిఒక్కరినీ కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి పట్టుకొమ్మలు గ్రామాలే అని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం.. గ్రామసభల ద్వారా గ్రామాల్లో అవసరాలను గుర్తించడం, అందుకు తగ్గ అభివృద్ధి పనుల నిర్వహణ కోసం ప్రణాళికలు రూపొందించుకుని గ్రామస్థుల సమక్షంలో గ్రామసభలో ఆమోదించడం జరుగుతుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే అభివృద్ధి పనుల గుర్తింపు - ప్రణాళికా ప్రక్రియను రూపొందించుకునేందుకు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అందుకు ఆయా మండలాల ఈవోపిఆర్డిలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, పంచాయతీ సెక్రెటరీలు సంబంధిత పనులపై సమీక్షించుకుని వాటి నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామసభలు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వం రూపొందించిన ఈఎంఎంఎస్ యాప్ ద్వారా ఫోటోలు, వీడియోలు, సంబంధిత మినిట్స్ నోట్ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పించుకునే ఉద్దేశ్యంతో గ్రామంలో ప్రతీ కుటుంబానికి 100 రోజుల ఉపాధి హామీ పనిని కల్పించడంపై గ్రామ సభలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో కనీస సదుపాయల్లో భాగంగా రక్షిత మంచి నీటి కుళాయిలు కనెక్షన్లు, ప్రతి ఇంటికి తాగునీటి సరఫరాలో ఎక్కడ కూడా అంతరాయం లేకుండా పనులు చేపట్టాలని, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, కరెంట్ కనెక్షన్, మరుగుదొడ్లు, సదుపాయాలు, డ్రైనేజీ కాల్వలు, వీధి దీపాలు, సీసీ రోడ్లు, సాలీడ్ వెస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణతో పాటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రి సదుపాయాలను కల్పించేలా చూడాల్సి ఉందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సీసీ రోడ్ల కనెక్టివిటీ ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వెళ్ళుటకు, ఆసుపత్రి, పాఠశాలలకు వెళ్ళుటకు రోడ్లు చేపట్టడం కోసం ప్రణాళికలు రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. జీవనాధారం అయిన నీటిని భవిష్యత్తు తరాలకు కూడా అందేలా.. పొదుపు చేసుకోవాలని వర్షం నుండి పడే ప్రతి నీటిబొట్టునుహొ ఒడిసి పట్టుకునే విధంగా చెక్ డ్యాములు, చెరువు మరమ్మత్తు పనులు చేపట్టే విధంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. గ్రామ సభలకు మండల స్థాయి అధికారిని స్పెషల్ ఆఫీసర్లుగా నియమించాలనిహొఆదేశించారు. ఈ గ్రామసభలు ప్రజలు ఎక్కువ మంది వచ్చే విధంగా, వారి గ్రామ అవసరాలను గ్రామసభలో తెలియజేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజాస్వామ్య పద్దతిలో గ్రామసభలు నిర్వహించి.. గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించు కోవాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో గ్రామ ప్రజలే సమిష్టిగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడి వేణుగోపాల్ రెడ్డి, డిపిఓ ప్రభాకర్ రావు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, ఆర్డబ్ల్యూఎస్, పశుసంవర్ధక శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ ఇతర జిల్లా అధికారులు, మండల కేంద్రాల నుండి తహశీలర్లు, ఎంపీడీవోలు, టెక్నీకల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డ్వామా, గ్రామ సచివాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన రీతిలో రెవెన్యూ సర్వీసులు అందించండి

## - అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## - రెవెన్యూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు :** రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సర్వీసులు అందిస్తే గ్రీవెన్స్ తగ్గుతాయని ఈ మేరకు రెవెన్యూ అధికారులు అవినీతికి ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ అంశాలపై రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఎ.పద్మజ, ఆర్డీఓలు మల్లికార్జున్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఎం. దాసు అన్ని మండలాల తాసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు, మ్యుటేషన్, భూ ఆక్రమణలకు సంబంధించి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని... స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండా, వెబ్ లాండ్ లో నమోదు చేయకుండా, ల్యాండ్ లిటికేషన్ లో ఉంచి అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడైతే సంబంధిత అధికారులపై తీవ్ర కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో 32 వేల ఎకరాల అసైన్డ్ భూములు, మరో 32 వేల ఎకరాలు ఇనాం భూములను విధివిధానాలు అవలంబించకుండా డిపట్టా ఇచ్చారనీ, వీఆర్వో, పంచాయతీ సెక్రటరీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చినట్లయితే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంగా ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయినప్పటికీ కర్నూలు నుండి ఇంకా భూ రికార్డులు తెప్పించుకోలేదని శనివారంలోగా రికార్డులన్నీ తెప్పించుకోవాలని కలెక్టరేట్ ఏవో ను ఆమె ఆదేశించారు. అన్ని తాసిల్దారుల కార్యాలయాలలోని రికార్డ్ రూములను తాను పర్యవేక్షిస్తానని క్రమ పద్ధతిలో రికార్డులు ఉంచాలని రికార్డుల నిర్వహణను బట్టి మీ పనితీరును అంచనా వేస్తామన్నారు. ఏపీ సేవా సర్వీసులకు సంబంధించి 24 గంటలు, 48 గంటలు, 72 గంటల్లో పరిష్కరించే సమస్యలను నిర్ణీత గడువులోగా సర్వీసులు అందిస్తే పీజీఆర్ఎస్ కు గ్రీవెన్స్ తగ్గుతాయన్నారు. వీఆర్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్, డిప్యూటీ తాసిల్దార్ తదితర సిబ్బంది వద్ద పెండింగ్ లో వుంచకుండా నిర్ణీత కాల పరిమితిలోగా క్లియర్ చేయాలన్నారు. పరిష్కరించదగ్గ సమస్యలను ఒక రోజులో పూర్తి చేయడము, ఒక రోజులో పరిష్కరించాల్సిన సమస్యలను దీర్ఘకాలికంగా పెంచుకుంటూ పోవడము సరైన పద్ధతి కాదన్నారు. రెవిన్యూ అంశాల్లో అవినీతి అక్రమాలకు అవకాశం ఇవ్వకుండా పనితీరును మెరుగు పరుచుకుంటూ విధులు నిర్వహించాలన్నారు. ఏపీ సేవ పోర్టల్ లో బియాండ్ ఎస్ ఎల్ లో ఉన్న సర్వీస్ లను తనకు ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వచ్చేనెల రెండవ వారం నుండి రెవెన్యూ సదస్సులు జరగనున్నాయని ఇందుకు సంబంధించి ఇనాం, ఆర్ఎస్ఆర్, అడంగల్ తదితర రెవెన్యూ రికార్డులను అందుబాటులో ఉంచుకొని సీనియర్ అధికారులు ఎవరొచ్చినా తడబడకుండా సమాధానాలు చెప్పాలని ఆమె రెవెన్యూ అధికారులును ఆదేశించారు. ఏ గ్రామంలో ఎలాంటి సమస్యలు వస్తాయో విశ్లేషించుకుని ఆయా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సిద్ధంగా వుండాలన్నారు. జిల్లాలో 112 లోకాయుక్త కేసులు ఉన్నాయని అందులో 36 రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నాయని ఇందుకు సంబంధించిన రికార్డులన్నీ తాను పరిశీలిస్తానని అందుకు తగ్గ నివేదికల సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హైకోర్టులో కేసు ఫైల్ అయిన వెంటనే కౌంటర్ ఎందుకు వేయడం లేదని, కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ అమలు చేయకుండ కంటెంప్ట్ కు ఎందుకు వెళ్తున్నారని ఆమె ప్రశ్నించారు. ప్రజలతో రెవెన్యూ శాఖ సత్సంబంధాలు కలిగి ఉండాలని చేయగలిగిన పనిపై ప్రత్యేక ఫోకస్ పెట్టి పూర్తిచేయాలని, చెయ్యలేని పనికి తగు రీతిలో సమాధానం ఇస్తూ సర్ది చెప్పాలన్నారు. జాతీయ రహదారులు, రైల్వేస్, ఆర్ అండ్ బి దారులకు అవసరమైన భూసేకరణను నిర్ణీత కాల వ్యవధిలో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చంటి ముదిరాజ్



**హన్మకొండ,తెలంగాణముచ్చట్లు:** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చంటి ముదిరాజ్ ను ఏకగ్రీవముగా ఎన్నుకున్నట్లు అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ తనపై నమ్మకంతో జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు,జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ఈ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికా రులపై చర్యలు తీసుకుంటుందన్నారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,నంగునూరు మండల అధ్యక్షులు అశోక్ యాదవ్,గుండెల రాయుడు,బోదాస్ జగన్, ఎం.డి మున్న,జి.భాను ప్రసాద్, వెంకటేష్ యాదవ్,నమిండ్ల హరీష్,పాల్గొన్నారు..

## అరూరి రాజు ఆధ్వర్యంలో

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు




**చిల్పూర్,తెలంగాణ ముచ్చట్లు:** మండలంలోని వంగాలపల్లి గ్రామంలో గురువారం ప్రముఖ సినీ నటుడు, పద్మవిభూషణ్,మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను తెదాపా ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు ఆరూరి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిరంజీవికి వీరాభిమాని అయినా రాజు చిరు బర్త్ డే సందర్భముగా భారీ కేకు కోసి తన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆరూరి రాజు మాట్లాడుతూ చిరంజీవి ఎంతో మందికి ఆదర్శనీయుడని,ఆయన బ్లడ్ బ్యాంకు,ఐ బ్యాంకు ద్వారా ఎంతో మంది ప్రాణాలు కాపాడారని, ఆయన చేసిన ప్రజా సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.అంతటి గొప్ప వ్యక్తి పుట్టినరోజు వేడుకలు జరుపడం తనకు ఆనందంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా తన అభిమాన హీరో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కుక్కలా మోహన్,గుడిపాటి రాజు,చింత రాజు,జిట్టా యాదగిరి,రాజారపూ రాజు,భూమరాజు,తెలంగాణ తెలుగుదేశం నాయకులూ,పార్టీ అభిమానులు, చిరంజీవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వారాంతంలోగా పీఎం విశ్వకర్మ యోజన దరఖాస్తుల పరిశీలన పూర్తి

## - జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

**నరసరావుపేట, తెలంగాణ ముచ్చట్లు :** ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం దరఖాస్తుల పరిశీలన వారాంతంలోగా పూర్తి చేయాలని పరిశ్రమల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. ఇప్పటి వరకూ సర్పంచులు మరియు మున్సిపల్ కమిషనర్ల లాగిన్ల నుంచి రెండవ దశ పరిశీలనకు అందిన 32,848 దరఖాస్తుల పరిశీలన శనివారంలోగా పూర్తి చేయాలన్నారు. ఇంకా మొదటి దశలో పెండింగులోనున్న మరో 12,952 దరఖాస్తుల పరిశీలనను ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్ల సమన్వయంతో పూర్తిచేయాలన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకంపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి (ఇంచార్జ్) సుధాకర్, డీఆర్డీఎ పీడీ బాలు నాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవ్ రావు, జిల్లా గ్రామ%డ%వార్డు సచివాలయాల నోడల్ అధికారి వెంకట్ రెడ్డి, ఎల్డీఎం రాంప్రసాద్, డీపీఆర్వో ఓం ప్రకాశ్ రెడ్డి, విశ్వకర్మ రంగం నిపుణులు వెంకటేశ్వర్లు, జి.కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



# చీరలో మిల్క్ బ్యూటీ గ్లామర్ బ్లాస్ట్..



స్టార్ హీరోయిన్ తమన్నా సౌత్ మరియు బాలీవుడ్ పరిశ్రమల్లో మంచి క్రేజ్ ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కథానాయికగా ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలు చేసిన ఆమె గత కొంతకాలంగా స్పెషల్ సాంగ్స్ తోనూ ప్రేక్షకులను అలరిస్తోంది. తనకు ఉన్న గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ స్కిల్స్ తో ఏ సినిమాలో ఐటెం సాంగ్ చేసినా, సినిమా హిట్ అయ్యే అవకాశం పెరుగుతుందని అనిపిస్తుంటుంది. కెరీర్ మొదట్లోనే, బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన 'అల్లుడు శీను' చిత్రంలోని "లబ్బర్ బొమ్మ" పాటలో తన డ్యాన్స్ తో ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేసింది. తర్వాత "జై లవకుశ", "గని", "స్పీడున్నోడు" వంటి చిత్రాలలో చేసిన స్పెషల్ సాంగ్స్ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. అయితే, ఆ మధ్య విడుదలైన సూపర్ స్టార్ రజినీకాంత్ "జైలర్" సినిమాలోని "నువ్వు కావాలయ్యా" పాటలో తమన్నా గ్లామర్ షోతో మరోసారి తన ప్రత్యేకతను చూపించింది. ఈ పాటకు వచ్చిన సక్సెస్ సినిమాకు ముందస్తు హైప్ ను పెంచడంలో కీలక పాత్ర పోషించింది. అంతే కాదు, తమన్నా పెంచిన గ్లామర్ డోస్ వల్ల పాట ట్రెండింగ్ లో నిలిచింది. తాజాగా తమన్నా మరో స్పెషల్ సాంగ్ తో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈసారి బాలీవుడ్ లో స్త్రీ 2 మూవీలో "ఆజ్ కా రాత్" అనే స్పెషల్ సాంగ్ లో చిందులేసింది. 2018లో విడుదలైన 'స్త్రీ' మూవీలో నోరా ఫతేహి ఐటెం సాంగ్ చేస్తే, ఇప్పుడు సీక్వెల్ లో తమన్నా గ్లామర్ తో అదరగొట్టింది. ఇక సోషల్ మీడియాలో కూడా అమ్మడు తన గ్లామర్ తో ట్రెండ్ అవుతోంది. రీసెంట్ గా ఫొటో షూట్ లో అమ్మడు చీరలో మాయ చేసేసింది. ఒక స్టిల్ లో చీరకొంగు పై అలా నీళ్ళు చల్లుతూ కనిపించింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ స్టిల్స్ ఇచ్చిన అమ్మడు ఈ రేంజ్ లో మ్యాజిక్ చేయలేదని కొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ప్రస్తుతం తమన్నా పలు చిత్రాలలో నటిస్తూ, స్పెషల్ సాంగ్స్ తోనూ దూసుకెళ్తోంది. అయితే, గ్లామర్ సాంగ్స్ కన్నా కొత్త కథాంశాలున్న చిత్రాల్లో నటనకు ప్రాధాన్యత ఇస్తే, ఆమె కెరీర్ మరింత మెరుగ్గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

# లారిస్సా బోనెస్సీ టాప్‌లెస్ లుక్




కొంతకాలంగా కింగ్ ఖాన్ షారూఖ్ వారసుడు ఆర్యన్ ఖాన్ - మోడల్ కం నటి లారిస్సా బోనెస్సీ రిలేషన్ షిప్ గురించి ఆసక్తికర చర్చ సాగుతోంది. ఆర్యన్ ఏ ఈవెంట్లో ఉన్నా అక్కడ లారిస్సా కనిపిస్తోంది. అంతేకాదు ఆర్యన్ ఈ బ్యూటీకి ఫ్యామిలీ ఫ్రెండుగా మారాడు. లారిస్సా తల్లికి అతడు బహుమతులు అందించాడు. ప్రతిసారీ ఈవెంట్లలో కలిసి సందడి చేస్తున్నారు. దీంతో హిందీ మీడియా అదే పనిగా ఆ ఇద్దరి అనుబంధం గురించి కథలు ప్రచారం చేస్తోంది. అదంతా అటుంచితే.. ఆర్యన్ సహాయంతో లారిస్సా తిరిగి తన కెరీర్ ని రీబిల్ట్ చేయబోతోందంటూ ప్రచారం సాగుతోంది. లారిస్సా టాప్ మోడల్ కం నటి. పలు ఆల్బమ్స్ లోను నటించింది. కానీ స్టార్ గా ఎదగలేకపోయింది. పలు చిత్రాల్లో అతిథి పాత్రలు, అంతగా ప్రాధాన్యత లేని పాత్రలు మినహా కెరీర్ కి బిగ్ బ్రేక్ నిచ్చే ఒక్క అవకాశం కూడా దక్కించుకోలేకపోయింది. లారిస్సా ఇంతకుముందు %-%తిక్క%-% సినిమాతో తెలుగు పరిశ్రమలోను అడుగుపెట్టింది. మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ సరసన నటించింది. కానీ ఆ సినిమా ఫ్లాపైన సంగతి తెలిసిందే. అప్పట్లోనే లారిస్సాకు ప్రపోజ్ చేసానని వన్ సైడ్ లవ్ అని సాయి ధరమ్ బహిరంగంగానే అంగీకరించాడు. ఆ తర్వాత లారిస్సా తెలుగు సినిమాల్లో కనిపించలేదు. ప్రస్తుతం హిందీ చిత్రసీమలోనే పెద్ద అవకాశాల కోసం వెతుకుతోంది. ఇలాంటి కీలక దశలో ఆర్యన్ తో స్నేహం సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. మరోవైపు లారిస్సా వరుస ఫోటోషూట్లతో హాట్ టాపిక్ గా మారుతోంది. తాజాగా ఈ బ్రెజిలియన్ బ్యూటీ షేర్ చేసిన హాలి ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఈ ఫోటోషూట్ లో లారిస్సా టాప్ లెస్ గా కనిపించింది. పొట్టి నిక్కరు, బ్లాక్ కలర్ బ్లేజర్ ని ధరించిన లారిస్సా తన ఇన్నర్ అందాలను బోల్డ్ గా ఎలివేట్ చేసింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా దూసుకెళుతోంది. లారిస్సా సంథింగ్ స్పెషల్ గా ఉందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. విదేశీ అందం టూమచ్ బోల్డ్‌గా ఉందంటూ కొందరు కామెంట్లు చేస్తున్నారు. లారిస్సా ప్రయత్నం ఫలించి కెరీర్ కి బిగ్ బ్రేక్ నిచ్చే అవకాశం దక్కుతుందేమో చూడాలి.

# అన్నయ్యకు పవర్ స్టార్ విషేష్ ఏ రేంజ్ లో అంటే?



నేడు మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు కావడంతో ఒక్కసారిగా అభిమానుల విషెస్ తో సోషల్ మీడియా వేడెక్కింది. అర్ధరాత్రి నుంచి అన్నయ్యకు పుట్టని రోజు శుభాకాక్షంలు తెలియజేస్తున్నారు. ఫేస్ బుక్, ఇన్ స్టా, ఎక్స్ వేదికగా ఎవరి స్టైల్లో వారు విషెస్ చెబుతున్నారు. అలాగే అన్ని సినీ పరిశ్రమల నుంచి సెలబ్రిటీ లంతా కూడా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇక అన్నయ్య పేరిట ప్రతీ ఏటా నిర్వహించే రక్తదానం కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా అన్నయ్యకు తమ్ముడు పవన్ కళ్యాణ్ తనదైన శైలిలో విషెస్ తెలియజేసారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎంగా కూడా బాద్యతలు నెరవేరుస్తోన్న సంగతి తెలిసిందే. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వచ్చిన అన్నయ్య తొలి బర్త్ డే కూడా ఇదే కావడం విశేషం. %-%నా దృష్టిలో ఆపద్భాంధవుడు అన్నయ్య చిరంజీవి. ఆయన పుట్టిన రోజు సందర్భంగా ప్రేమ పూర్వక శుభాకాంక్షలు. ఆపత్కాలంలో ఉన్న ఎందరికో ఆయన సహాయం చేయడం నాకు తెలుసు. అనారోగ్యం బారిన పడిన వారికి ప్రాణధానం చేసిన సందర్భాలెన్నో. కొందరికి చేసిన సహాయం మీడియా ద్వారా బాహ్య ప్రపంచానికి తెలిస్తే మరెన్నో సహాయాలు గుప్తంగా మిగిలిపోయాయి. కావాల్సిన వారి కోసం ఆయన ఎంతవరకైనా తగ్గుతారు. అభ్యర్దిస్తారు. ఆ గుణమే చిరంజీవి గారిని సుగుగణ సంపన్నునిగా చేసిందేమో. జనసేన పార్టీకి ఐదు కోట్లు విరాళంగా ఇచ్చి విజయం సాధించాలని మా ఇలవేల్పు అంజనేయ స్వామి సాక్షిగా అన్నయ్య ఆశీర్వదించారు. ఆయన ఆ రోజు ఇచ్చిన నైతిక బలం, మద్దతు జనసేనకు అంఖడ విజయాన్ని అందించాయి. అటువంటి గొప్ప దాతను అన్నగా ఇచ్చినందుకు ఆ భగవంతుడికి సదా కృతజ్ఞతలు చెబుతున్నా.తల్లి లాంటి మా వదినమ్మతో ఆయన చిరాయుషు తో ఆరోగ్యంగా జీవించాలని ఆ దేవుడిని మనసారా కోరుకుంటున్నా%-% అని అన్నారు.

# ఇంటర్మీడియట్ తోనే అమ్మడు 13 కోట్లు ఆస్తి!



ముంబై బ్యూటీ ఆదాశర్మ సుపరిచితమే. %-%హార్ట్ ఎటాక్%-% సినిమాతో టాలీవుడ్ లో లాంచ్ అయిన అమ్మడు అటుపై కొన్ని సినిమాలు చేసింది. కానీ తెలుగులో నిలదొక్కుకోలేకపోయింది. దీంతో బాలీవుడ్, శాండిల్ వుడ్, మాలీవుడ్ అంటూ అన్ని భాషల్ని చుట్టేసింది. %-%ది కేరళ స్టోరీ%-%తో అమ్మడికి మంచి గుర్తింపు దక్కింది. అప్పటి నుంచి నటిగా బిజీ అయింది. ప్రస్తుతం అవకాశం వచ్చిన అన్ని భాషల్లోనూ కొనసాగుతోంది. కానీ ఇంత వరకూ చాలా మందికి తెలియని విషయం ఏంటంటే? ఆదాశర్మ పెద్దగా చదువుకోలేదు. కేవలం ఇంటర్మీడియట్ మాత్రమే చదువుకుంది. చదువుపై ఆసక్తి లేకపోవడంతోనే అమ్మడు అటువైపు వెళ్లలేదు. చుదువు పూర్తి చేసిన తర్వాత సినిమాల్లోకి వెళ్లమని తల్లిదండ్రులు చెప్పినా? అమ్మడు వాళ్ల మాటను పెడ చెవిన పెట్టి ఇండస్ట్రీకి వచ్చేసిందిట. అలా నటి కావడంతోనే అమ్మడు ఇప్పటివరకూ 13 కోట్ల రూపాయల ఆస్తిని కూడడెట్టిందిట. అంతా తాను సినిమాల్లోకి వచ్చిన తర్వాత సంపాదించిన మొత్తం అంట.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com